
Visit us @ http://epaper.suryaa.com




నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

సోమవారం, 23 సెప్టెంబర్ 2024

పేజీలు: 02

# పొంచి ఉన్న ప్రమాదం

సదాశివనగర్, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్



సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామ సమీపంలోని ఒకటవ పులుగు వద్ద గుంత ప్రమాదకరంగా మారింది. భారీ వర్షాలకు రోడ్డుపై నుంచి నీళ్లు ప్రవహించడంతో గుంత ఏర్పడింది. దీంతో వాహనదారులు జంకుతున్నారు. ఎదురుగా వాహనాలు వస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. దగ్గి జాతీయ రహదారి నుండి బూర్గుల్, గాంధారి, యాచారం, మంచిప్ప, నిజామాబాదు వరకు ఈ రోడ్డుపై వాహనదారులు ప్రయాణిస్తూ ఉంటారు. చుట్టుపక్కల గ్రామాల వాహనదారులు వివిధ పనుల నిమిత్తం వెళుతుంటారు. గుంత ఏర్పడి నెల రోజులైనా బాగు చేయకపోవడం పట్ల వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదం జరగక ముందే రోడ్డును బాగు చేయాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## భార్యా పిల్లలు రావడంలేదని వ్యక్తి ఆత్మహత్య

బిక్కనూర్, సెప్టెంబర్ 22, సూర్య మెజార్ న్యూస్



తన భార్య తోపాటు ముగ్గురు పిల్లలు ఇంటికి రావడం లేదని, జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కర్రోళ్ల కైలాస్ (45) అనే వ్యక్తి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు, మృతుడి భార్య రజిత తన భర్త కైలాస్ మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు గత కొంతకాలంగా ఇంట్లో గొడవలు జరుగగా, ఈనెల 19వ తేదీన మరోసారి అక్రమ సంబంధం పై ఇరువురి మధ్య గొడవ జరగగా కైలాస్ తన భార్యను కొట్టడంతో పోలీసులకు ఫిర్యాదు చేసి తన ముగ్గురు కూతుళ్లను తీసుకొని తల్లి గారి ఇంటికి వెళ్ళింది. మళ్లీ ఇంటికి రాను అని చెప్పడంతో మనస్థాపం చెందిన కైలాస్ ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లి పోశవ్వ ఫిర్యాదు మేరకు పోలీసులు శవాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ చెప్పారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుపై అఖిలపక్ష సమావేశం

కామారెడ్డి డెస్క్, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్



జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో అఖిల పక్ష, బీసీ కులాల రాష్ట్ర సదస్సుకు కామారెడ్డి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు చింతల శంకర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. హైదరాబాదులోనీ హోటల్ అశోకాలో ఆదివారం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పై అఖిలపక్ష నాయకులు మరియు బీసీ నాయకులతో రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఎంపీ బి హనుమంతరావు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనా చారి హాజరైనారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ., కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పై మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పై కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని సమగ్ర కుల గణన నిర్వహించాలని వారు కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. అనంతరం కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఎంపీ వి హనుమంతరావు టిఆర్ఎస్ ఎమ్మెల్సీతో పాటు పలువురు బిసి నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఎంపీ వి హనుమంతరావు, టిఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనా చారి, బిసి సంఘం సభ్యులు కుల సంఘాల నాయకులు,రాష్ట్ర బీసీ నాయకులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాముని సుదర్శన్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్, జిల్లా కార్యదర్శి లోక సంతోష్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజేందర్, బీసీ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలి : సీఐ రవికుమార్





ఆర్మూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్

విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని ఆర్మూర్ సీఐ రవికుమార్ అన్నారు. ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల క్షత్రియ పాఠశాలలో ఆదివారం మండల అర్బన్ క్రీడోత్సవాల ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తాను కూడా ప్రభుత్వ పాంశాలలో చదువుకొని చదువుల్లో అశ్రద్ధ చేయకుండా కష్టపడి ఈ స్థాయికి వచ్చానని చెప్పారు. స్నేహితులతో కలిసి జ్ఞానానికి సంబంధించిన గ్రూప్ డిస్కషన్ చేయాలని సూచించారు. అదే విధంగా విద్యార్థులు ముఖ్యంగా మొబైల్ ఫోన్స్ కు దూరంగా ఉండాలని కోరారు. ఎంఈఓ రాజ గంగారం మాట్లాడుతూ., రూరల్ గ్రామాల విద్యార్థుల కోసం మూడు రోజులపాటు అర్బన్ విద్యార్థుల కోసం మరో మూడు రోజులు మొత్తం కలిపి ఆరు రోజులుగా క్రీడోత్సవాలను నిర్వహించడం జరిగిందన్నారు. క్రీడల విషయంలో క్షత్రియ విద్యా సంస్థల యాజమాన్యం చేసిన సహాయానికి ధన్యవాదాలు తెలిపారు. విద్యా సంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్ మాట్లాడుతూ., భారతదేశ అన్ని రంగాల్లో ముందుకెళ్తుందని, క్రీడల్లో మాత్రం వెనుకబడి ఉందని అన్నారు. దీంతో విద్యార్థులు ఇప్పటి నుండే క్రీడల పట్ల ఆసక్తి కనబరుస్తూ మన దేశాన్ని అగ్రగామిగా ఉండే విధంగా చేసే బాధ్యత మీ పనే ఉందన్నారు. కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ., ఓటమి చెందిన వారు నిరుత్సాహ పడకుండా కృషి చేస్తే విజయం తమదేనని అన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పి ఈటిలు బ్రిజేష్, సాయినాథ్, సారిక, సాయిలు, సతీష్, ప్రసజ్ఞ, శ్రీధర్ లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మి నరసింహ స్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపి సెక్రటరీ బ్రిడ్జ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి సభ్యత్వ నమోదు



మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 22 : బీజేపి మరింత కృషి చేయాలని కార్యకర్తలకు ఆ పార్టీ మాక్లూర్ మండల అధ్యక్షుడు సురేశ్ నాయక్ సురేశ్ నాయక్ సూచించారు. రాంపూర్ లో ఆదివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవి యాదవ్, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో ఒకరు ఆత్మహత్య

నిజామాబాద్ డెస్క్
సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 22



నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కుటుంబ కలహాలతో ఓ మహిళ ఉరి వేసుకొని ఆత్మ హత్యకు పాల్పడింది. మహిళా ఆత్మహత్యకు కారణం భర్త, రెండవ భార్య కారణమంటూ మృతిరాలి కుటుంబ సభ్యులు భర్త ఇంటిపై దాడి చేసి, ఇంట్లో ఉన్న వస్తువులను దగ్ధం చేసిన ఘటన నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలోని చింతల్ పేటలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే., నిజామాబాద్ జిల్లా వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్ పేట్ తండాలో హేమ్లిబాయి (55) కుటుంబ కలహాలతో గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడి నట్లు వర్ని ఎస్ఐ కృష్ణ కుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఇంట్లో జరిగిన గొడవ మూలంగా మనస్తాపం చెంది హేమ్లీ బాయ్ ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. భర్త రామచందర్, రెండో భార్య జ్యోతిలే ఆత్మహత్యకు కారణం అని మృతురాలి కుటుంబ సభ్యులు బంధువులు రామచందర్ ఇంటిపై దాడి చేసి వస్తువులను ధ్వంసం చేశారు. వర్ని పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## సర్పంచుల ఫోరం మాజీ కార్యదర్శి

భిక్కనూర్, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్



రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఉన్న ముదిరాజ్ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ముదిరాజ్ కులస్తులను ఆదుకోవాలని, సర్పంచుల ఫోరం మాజీ కార్యదర్శి, మండలంలోని ఇసన్నపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుడిసె రాములు ప్రభుత్వాన్ని కోరారు. ఆది వారం మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని వినా యక కళ్యాణ మండపంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ముదిరాజ్ మహాసభకు గుడిసె రాములు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముదిరాజ్ సంఘ సభ్యులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల న్యాయమైన సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ సంఘం ప్రతినిధి కాసాని జ్ఞానేశ్వర్, పుట్టి రాజు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక.

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ : ఎల్లారెడ్డి మండల కేంద్రంలో శనివారం రాత్రి స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో ఎల్లారెడ్డి నియోజక వర్గ అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ ఇంచార్జ్ బిట్ల సురేందర్, మర్లు సాయిబాబా ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి డివిజన్ అంబేద్కర్ కమిటీ నీ ఎన్నుకున్నట్లు శనివారం రాత్రి పత్రిక ముఖంగా ఒక ప్రకటన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు ఆట్కూరి బబ్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎల్లారెడ్డి మండల అధ్యక్షు



లుగా మ్యాథరి అమృతారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొంగటి సంజీవులు , మండల ఉపాధ్యక్షులుగా ఎడ్ల రవి, ప్రధాన కార్యదర్శిగా కుశల కంటి సాయిలు, జాయింట్ సెక్రెటరీ లు, గడ్డం ప్రకాష్ , వెంకట్ జంగమయ్యపల్లి, కోశాధికారి మొగులయ్య లక్ష్మాపూర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

# ఉరి వేసుకుని మహిళా మృతి.

ఎడపల్లి, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్

ఎడపల్లి మండలం బాపునగర్ గ్రామంలో ఓ మహిళా ఉరేసుకొని మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం., బాబు నగర్ గ్రామానికి చెందిన ధర్మావత్ అనిత( 38) బర్రెల



కాపు విషయంలో ఇంట్లో గొడవ జరిగి భర్త శ్రీనివాస్ ఇంటి నుంచి బయటకు వెళ్లగానే, ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తల్లి మాలి బాయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక.

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్

కామరెడ్డి జిల్లా సెర్ప్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎల్1, ఎల్2 నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నట్లు సెర్ప్ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు ఏ.సాయి రెడ్డి ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ., జిల్లా అధ్యక్షునిగా గద్దం రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా గొర్రె రాములు, కార్యదర్శిగా పి.గంగరాజం, సహా య కార్యదర్శిగా యన్.అంజా గౌడ్ కోశాధి కారిగా అర్ రామచంద్ర గౌడ్ ఎన్నికైనట్లు తెలిపారు.



# బిజెపి శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

బీర్కూర్, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పించిన వికసిత్ భారత్ కళా సహకారంలో భాగంగా బిజెపిని మరింత బలోపేతం చేయాలని ఉద్దేశంతో బీర్కూర్ మండల అధ్యక్షులు నాగేళ్ల సాయికిరణ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ., దేశవ్యాప్తంగా 10 కోట్ల సభ్యత్వములు చేయాలి అని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అలాగే తెలం గాణ రాష్ట్రంలో 50 లక్షల పైచిలుకు సభ్య



త్వం నమోదు చేయాలని జాతీయ పార్టీ ఆదేశించిన దాన్ని దృష్టిలో పెట్టుకుని ఆదివారం బీర్కూరు మండల వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వ హించడం జరిగిందని, ప్రతి బూతులో కనీసం 200 మందిని సభ్యత్వాన్ని చేర్పించే విధంగా బూత్ అధ్యక్షులు పాటుపడాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఓబిసి రాష్ట్ర నాయకులు మక్కన్న, మండల కార్యదర్శి యోగేష్, బిజెపి నాయకులు బీరుగొండ, బసవరాజ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుల నూతన కార్యవర్గ ఎన్నిక

సదాశివనగర్, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ :మండలంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం మాజీ సైనికుల సమావేశం నిర్వహించారు. పాపిరెడ్డి అధ్యక్షుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా పాపిరెడ్డి, ఉపాధ్యక్షులుగా సాయిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సాయన్న, క్యాషి యర్‌గా డి.నరేందర్, మండలాల వారీగా అధ్య క్షులు రామారెడ్డి అధ్యక్షులు వెంకటరెడ్డి, కామారెడ్డి



అధ్యక్షుల బి.రాజేశం, ఎల్లారెడ్డి అధ్యక్షులు సంజీవులు, బాన్సువాడ అధ్యక్షులు బసవరాజు, బిక్కనూర్ అధ్యక్షులు ఎస్. భూపాల్ లను ఎన్నుకున్నారు. దగ్గి పంచాయతీ సెక్రెటరీ జగన్, వజ్జాపల్లి తండా సెక్రటరీ పాపిరెడ్డి, సదాశివనగర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తాం

## డిసిసి ఉపాధ్యక్షుడు

బిక్కనూర్, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను గాంధీ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం



అభినందనీయమన్నారు. మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ఉన్నారు.

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమిటీల నియామకం ఏర్పాటు.

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఆదివారం ఆల్ ఇండియా అంబేద్కర్ జిల్లా యువజన సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందనీ జిల్లా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., డివిజన్ మండల్ టౌన్ డివిజన్ అధ్యక్షులుగా ప్రదీప్ కుమార్, జనరల్ సెక్రెటరీగా పద్మారావు భవానిపేట వర్కింగ్ ప్రెసిడెంట్ గా రమేష్ కన్నా రెడ్డి, మండల అధ్యక్షుడుగా ఎడ్ల కిషన్, ఎల్లారెడ్డి జనరల్ సెక్రెటరీగా శివ నందం, లింగారెడ్డిపేట్ వర్కింగ్ ప్రెసిడెంట్గా మహేందర్ బిక్నూర్ టౌన్ ప్రెసిడెంట్గా రోడ్డ నరేష్ ,ఎల్లారెడ్డి జనరల్ సెక్రెటరీగా పురం రాజు ఎల్లారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుంటి గారి రాజు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, జిల్లా అధ్యక్షులు రాజకుమార్, ఉ పాధ్యక్షులు ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు బాలరాజు, కంతి పద్మారావు ల సమక్షంలో కమిటీలు ఎన్నుకున్నారు.